నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 19, నవంబర్ 2023 | పేజీలు: 04



## కాంగ్రెస్‌ను నమ్మితే

# కటిక చీకట్లే

## 3గంటల కాంగ్రెస్ కావాల్నా..?
## 24గంటల బీఆర్ఎస్ కావాల్నా?

- సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- సంక్షేమ పథకాలందిస్తున్న బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలి..
- అవకాశమిస్తే మరో ఐదేళ్లు సేవ చేస్తా
- పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి
- బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు
- పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 18:

**కాంగ్రెస్ పార్టీ** అధికారంలోకి వస్తే కటిక చీకట్లు తప్పవని ప్రజలు కష్టాలు పడతారని పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు.గుడిబండ తండా, నాంచారి మాడుర్,పెద్ద మంగ్య తండా,టీక్యా తండా, వెంకటాపురం అమర్ సింగ్ మిగతా 2లో..





## కాంగ్రెస్ ప్రచార జోరు..

### వంశీకృష్ణకు అడుగడుగునా బ్రహ్మరథం పలుకుతున్న ప్రజలు..

### ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటూ వంశన్నకే మా ఓటు అంటున్న ప్రజలు

వివరాలు 02లో..

## ఈ నెల 21న అచ్చంపేటకు పీసీసీ చీఫ్

# రేవంత్ రెడ్డి రాక

- బహిరంగ సభను జయప్రదం చేయండి
- అచ్చంపేట కాంగ్రెస్ అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్, నవంబర్ 18:

**ఈ నెల 21వ తేదీన** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అచ్చంపేటలో జరగబోయే భారీ బహిరంగ సభకు నల్లమల్ల ప్రజానీకం అత్యధికంగా తరలిరావాలని విలేకరుల సమావేశంలో శనివారం ఆయన పిలుపునిచ్చారు. అచ్చంపేట పట్టణంలోని శ్యాంక్స్ ఫంక్షన్ హాల్ పక్కన భారీ బహిరంగ సభ ఉండబోతుందని వంశీకృష్ణ తెలిపారు. శనివారం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. నియోజకవర్గం నుండి అన్ని మండలాల ప్రజలు వేలాదిగా తల్లిలు వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ తో పాటు అడ్వకేట్ రాజేందర్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# కాంగ్రెస్‌ను నమ్మితే కటిక చీకట్లే..

(మొదటిపేజీ తరువాయి..)

తండా, కేవుల తండా, దుబ్బ తండా, హరిపిరాల, కర్కాల గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి,రాష్ట్ర మంత్రి దయాకర్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలతో మంత్రికి స్వాగతం పలకగా,కోలాటాలు,డప్పు చప్పుళ్ళతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు అందరు మీ ఇండ్ల ముందుకు వస్తారని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపెడుతామని ఎన్నో మాయ మాటలు చెబుతారన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలు నమ్మి గోసపడొద్దన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రం ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత పరిస్థితుల్లో మార్పును గ్రహించుకోవాలన్నారు.బీఆర్ఎస్ పటిష్టతకు పాటుపడే వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. గ్రామాల్లోని నాయకులు,కార్యకర్తలు సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సూచించారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూపాయలు 4200/- కోట్ల రూపాయల నిధులను తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు.ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా కుట్టు శిక్షణతో పాటు రూ.15వేల విలువైన కుట్టు మిషన్ లను ఉచితంగా అందించి ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో ఉద్యోగాలు సాధించేలా ఉచితంగా శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ మేళ పెట్టి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందించామన్నారు.

కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ..తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. యాసంగిలో రైతులకు రైతు బంధు ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయడం రైతువ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూసి కళ్ళ మంటతో మూడు గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ టీపీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడారని తెలిపారు.మూడు గంటల విద్యుత్తు నిచ్చే కాంగ్రెస్ కావాలా 24 గంటల నిరంతర విద్యుత్ అందించే బీఆర్ఎస్ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. దేశంలోని 24 రాష్ట్రాల్లో పాలిస్తున్న కాంగ్రెస్,బీజేపీలు.. మన రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి, సంక్షేమం పథకాలను అమలు చేసి చూపించి మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని పక్క రాష్ట్రాలు గుర్తించి ప్రశంసిస్తున్నాయని తెలిపారు.కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఒక వైపు కొనసాగిస్తూ.. దానికి సమాంతరంగా సంక్షేమ రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దుర్భిక్షం నుంచి సుభిక్షం వైపు వెళ్తుందని అన్నారు. సంక్షోభం నుంచి సంక్షేమం వైపు వెళ్తుందని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకే ఓటు అడిగే హక్కు ఉందన్నారు.

### ఎర్రబెల్లిని గెలిపించాలి..: ఎర్రం తిరుపతిరెడ్డి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలను నమ్మితే పాలకుర్తి నియోజకవర్గం అధోగతి పాలవుతుందన్నారు. ఝాన్సీ రెడ్డికి పౌరసత్వం లేదని... యశస్విని రెడ్డికి వారసత్వం లేదన్నారు.ఎన్నికల సమయంలోనే అమెరికా నుంచి ఇక్కడికి వచ్చిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు ఈ ప్రాంతానికి ఒరగ బెట్టేదేమీ లేదన్నారు.బూటకపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.అభివృద్ధి కాముకుడైన ఎర్రబెల్లిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు, మాజీ ఎంపీ పోరిక సీతారాం నాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకట నారాయణ గౌడ్,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమేశ్వరరావు,రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ దేవేందర్ రెడ్డి,బీఆర్ఎ స్ మండల అధ్యక్షుడు సీతారాములు, నాయ కులు గాంధీ నాయక్, జె.ఇందిరా, రాజేష్ నాయక్, గ్రామాల సర్పంచులు రావుల మమత రెడ్డి,గుంటుక యాదలక్ష్మి యాకయ్య, శీలం లింగన్న గౌడ్,లకావత్ శోభన యాకూ బ్, హపావత్ సురేష్, జాటోత్ శారద రమే ష్, విజయ కుమార్, జాటోత్ కౌసల్య బోజు, సేగ్యం సురేఖ సురేందర్, ఎంపీటీసీలు కుం భం సుకన్య రెడ్డి,బత్తుల మల్లమ్మ, వల్లపు గోపమ్మ మల్లయ్య, జాటోత్ సుజాత రాజేందర్,నాయకులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, నల్లమాస ప్రమోద్,సంపత్, జై సింగ్, కర్నే నాగరాజు,ఇమ్మడి రాము,కృపాకర్ రెడ్డి,తుకారాం,కొండ వెంకన్న, బోలగాని శ్రీనివాస్, జాటోత్ స్వామి, సాయికృష్ణ పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రచార జోరు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
-చారకొండ వెంకటేష్, నవంబర్ 18:

అచ్చంపేట నియోజకవర్గం లో ఎన్నికల సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్ ప్రచార జోరు స్పీడ్ పెంచుతూ గ్రామ గ్రామం విస్తృత ప్రచారం పార్టీ శ్రేణులు, యువ నాయకులు చేస్తున్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఉప్పునుంతల మండల పరిధిలోని రాయచెడు, తాడూరు, తిప్పాపూర్ గ్రామాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎన్నికల ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీలోని సంబండ వర్గాల న్యాయం జరుగుతుందనే నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో రోజుకు వందల సంఖ్యలో చేరుతున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణకు మద్దతుగా ప్రజలు గ్రామ గ్రామంలో బ్రహ్మరథం పలుకుతూ, పూల వర్షం కురిపిస్తూ, ఘన స్వాగతం పలుకుతున్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డ మన ప్రాంతవాసి అయిన డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణులు అత్యధిక మెజార్టీ గెలిపించుకుని తీరుతామని కాంగ్రెస్ ప్రజానీకం అంటున్నారు. వలసవాదిని నమ్మి పది సంవత్సరాలు అన్ని రంగాల్లో మోసపోయామని, మాయమాటలు చెప్పే నాయకులకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరుతామని ముక్తకంఠంతో ప్రజలు చెబుతున్నారు. ఈనెల 30వ తేదీన మా ఓటు ద్వారా వలసవాది గువ్వల బాలరాజు తరిమికొట్టడానికి అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఓకే గూటిపై ప్రయాణిస్తున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీలో అశేష ఆదరణ పెరుగుతూ, ప్రజల్లో సానుభూతి మరింత పెరగడంతో పాటు ఈ ఎన్నికల్లో డాక్టర్లు గెలిపించుకోవడానికి ముక్తకంఠంతో నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ వినలేకపోతున్నామని ప్రజలు విసుకు చెందుతున్నారు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో అచ్చంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని నియోజకవర్గంలో ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, యువ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.









# అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటెయ్యండి

## ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 18:** పట్టణ కేంద్రంలోని పదకొండవ వార్డులో ప్రచారం నిర్వహించి ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు..తెలంగాణ రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ ను మళ్ళీ గెలిపిస్తాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా వృత్తి నైపుణ్యాలను పెంపొందించామని ఉషా దయాకర్ రావు తెలిపారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ అందించి జాబ్‌మేళాల్లో ఉద్యోగాలు ఇప్పించామన్నారు. వేలాది మందికి కరోనా సమయంలో ప్రజల మధ్య ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిత్యావసర వస్తువులు అందించామని తెలిపారు.ఈ సందర్భంగా రాబోయే ఎలక్షన్ లలో మన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు పోనుగంటి సోమేశ్వర రావు,పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కర్నె సోమయ్య కర్నె నాగజ్యోతి-నాగరాజు, ఎన్నికల ఇంచార్జ్ గడ్డం ఉదయ్, వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్, ప్రధాన కార్యదర్శి మండల సోమన్న,ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు పాలకుర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ పంజా కల్పన, మహిళా సీనియర్ నాయకులు మడిపేద్ది సమ్మక్క, సైదమ్మ, ఇండ్ల సమ్మక్క, రజిత, పద్మ, రాణి, మంజుల, నాగమ్మ, రేణుక,యాకమ్మ, రాజేశ్వరి, పిచ్చమ్మ, లావణ్య, ముఖ్య నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శేరిలింగంపల్లిలో మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం:కొమిరిశెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి (నేటి ఫోకస్‌న్యూస్) నవంబర్ 18:** మూడోసారి ముచ్చటగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అంటూ జోరు నినాదాల మధ్యన ఖాజాగూడా దద్దరిల్లింది అలాగే ఎక్కడ చూసినా ఊరు ఊరంతా గులాబీ జెండాల మాయమైంది ఖాజాగూడా మాజీ కార్పొరేటర్ కొమ్మిరి శెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరేకపూడి గాంధీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా ఖాజా గూడా లో అన్ని కాలనీలు తిరుగుతూ చేసిన అభివృద్ధి పనులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ మరియు అనేక పథకాల ద్వారా ఖాజా గుడును గత తొమ్మిది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేసుకున్నమని అలాగే ఎన్నికల మేనిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్ల అందరిని ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ పింటూ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యశస్వినీరెడ్డి మద్దతుగా తీన్మార్ మల్లన్న టీం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 18:** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాండ్ల యశస్వినిరెడ్డి నీ తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. తొర్రూర్ మండలంలో నియోజకవర్గం ఇంచార్జీ ఝాన్సీరెడ్డీని కలిశారు. అనంతరం పాలకుర్తి మండలాధ్యక్షులు కాసోజు బ్రహ్మచారి మాట్లాడుతూ కేసీఆర్ అరాచక పాలన పోవాలంటే కాంగ్రెస్‌కు అన్నివర్గాలు మద్దతుగా నిలవాలని, ముఖ్యంగా యువత ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టీం జిల్లా అధ్యక్షులు తూప్పతి శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద దిలీప్, రాయపర్తి మండల అధ్యక్షులు గాడిపెల్లి యాకన్న, స్టేషన్ ఘనపూర్, ఇంచార్జీ బాణాల రాజ్ కుమార్ స్టేషన్ ఘనపూర్ ఇంచార్జీ బాణాల రాజ్ కుమార్, పాలకుర్తి మండలాల ప్రధాన కార్య దర్శి జరుపల. శ్రీను చిర్ర, అంబేద్కర్, మహబ్ పాషా, సందీప్, బుక్య వెంకన్న, సోమన్న, తిరుపతి, శ్రీను, విజయ్, ప్రవీణ్, సాయి పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ కృషి..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 18:** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ శనివారం ఫత్తేపురం, మాటేడు, పోలేపల్లి,సోమారం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రదాని నరేంద్ర మోడీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తూ పేదల పక్షపాతి గా మారిపోయాడు అని,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మోడీ క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.తెలంగాణకు బీజేపీ నేతృత్వం లో బీసిని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన మోడీ గత నలభై ఏళ్లుగా పోరాటం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ కోసం క్రృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడీ నేతృత్వం లో సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు.మహిళా బిల్లు విషయంలో నలబై ఏళ్లుగా కొనసాగుతున్న అనిశ్చితి కి పార్లమెంటు లో ఆమోదం తెలిపి చారిత్రక నిర్ణయం తీసుకున్నారు అని తెలిపారు.తెలంగాణకు తొమ్మిది ఏళ్ళలో తొమ్మిది లక్షల కోట్లు మంజూరు చేసి తెలంగాణ సమగ్రాభివృద్ధి కి క్రృషి చేస్తున్నారు..అని మోడీ గ ప్రతినిధిగా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.. పాలకుర్తి లో కమలం జెండా ఎగురవేయడం ఖాయం అని తెలిపారు.పాలకుర్తి ప్రజలు స్థానికులకే పట్టం కట్టే స్థానికేతరులైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.బీజేపి రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, తొర్రూర్ అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు,శక్తి కేంద్రం ఇంచార్జీలు బూత్ అద్యక్షులు పైండ్ల రాజేష్,బొల్లం సాయి,కాగు నవీన్,సంతోష్,రాజు, నరేష్, కార్తీక్,జనసేన నాయకులు వెల్తూరి నగేష్,కొండ్లె ఉమేష్,జలగం శివ, తదితరులు పాల్గొన్నారు.











# 'ఇది జనానికి-ధనానికి మధ్య పోరు'

- ఏ గట్టునుంటారో ప్రజలు తేల్చుకోవాలి
- ఎల్‌బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్

**హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 19 :** వనస్థలిపురం డివిజన్లో కుట్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కాలనీల సభ్యుల సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మధు యాష్కీ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ఎమ్మెల్యే విచ్చలవిడిగా ధనాన్ని ఖర్చుపెట్టి గెలుద్దామనే ప్రయత్నంలో ఉన్నాడు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన చేయకుండా కేవలం ప్లై ఓవర్లను చూపించి అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నాడు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలకు సుధీర్ రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో తెలుసు. దొంగే దొంగ దొంగ అన్నట్టుగా ఉంది ఆయన వ్యవహారం. నాపైన, నా మద్దతు దారుల పైన అక్రమ దాడులు చేపిస్తూ, ప్రచారాన్ని అడ్డుకోవడమే కాకుండా, అనుమతి ఉన్నప్పటికీ ప్రచార రథాలను గల్లీలో తిరగకుండా పోలీసు, ఎన్నికల యంత్రాంగాన్ని వినియోగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఓటమి భయంతోనే దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు నావైపు ఉన్నారు. ఇది నాకు సుధీర్ రెడ్డికి మధ్య పోటీ కాదు, జనానికి... ధనానికి మధ్య పోటీ అని అన్నారు. ప్రజలు ఏ గట్టునుంటారో తెల్చుకోవాల్సిన సమయం ఇది. నాది సాదాసీదా సాధారణ జీవితం 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మరకలు లేకుండా నీతిగా నిజాయితీగా స్వచ్ఛమైన రాజకీయాలు చేస్తున్న.. ప్రజలు నాపై విశ్వాసం ఉంచి గెలిపిస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది. మీ ఎమ్మెల్యేగా 24 గంటలు మీకు అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలే మేనిఫెస్టోగా పెట్టి నిరంతరం సమస్య సాధన దిశగా కృషి చేస్తానని మాటిచ్చారు. రామ్ రెడ్డి నగర్, క్రిస్టియన్ కాలనీ, నాగార్జున కాలనీ, హస్తినాపురం ఈస్ట్ ఫేజ్ 1 2 3, అభ్యుదయ నగర్ కాలనీ, జనప్రియ హెూమ్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సభ్యులను ఆయన కలిసారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, మసూద్ అలీ, ప్రకాష్ శ్రీను లడ్డు కవిత భాను రత్నకుమారి మల్లేష్ గౌడ్ సత్తయ్య గౌడ్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ 75కి పైగా స్థానాల్లో గెలుస్తుంది

- కర్ణాటక మంత్రి మధు బంగారప్ప
- ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలి
- ఎల్‌బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ పిలుపు



**హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 19 :** కొత్తపేట డివిజన్లో ఆర్టీసీ కాలనీలో లింగాల కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్. ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక మంత్రివర్యులు మధు బంగారప్ప గారు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కర్ణాటకలో మేము ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసాం. అక్కడ మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం ఇస్తున్నాం. ఓటమి భయంతో బిఆర్ఎస్ పార్టీ పనిగట్టుకుని మాపై దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. ఇక్కడ సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారంటీలను కూడా వందరోజుల్లో అమలు చేస్తాం అన్నారు. ఇక్కడ మధు యాష్కీ ఎమ్మెల్యే అయితే మీరే ఎమ్మెల్యేలు అయినట్లు అన్నా రు. మధుయాష్కి గౌడ్ మాట్లా డుతూ అగ్రవర్ణాల పేదల, హరిజన, గిరిజన , బహుజన, మైనారిటీ వర్గాల గొంతుకగా అసెంబ్లీలో గళం విప్పే అవకాశం ఇవ్వమని ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలను కోరుకుంటున్నాను. ఇప్పటిదాకా ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన మాటలు ఏంటి?, నియోజకవర్గానికి ఏం ఒరగబెట్టాడని విమర్శించారు. పైన పటారం లోన లొటారంలాగా ప్లైఓవర్లు చూపిస్తూ ఇదే అభివృద్ధి అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారన్నారు.. నియోజకవర్గంలో అడుగడుగున మురికి కాలువల సమస్య స్వాగతం పలుకుతుంది, ప్రజల కష్టాలతో కన్నీటి వరదలు కారుస్తున్నారన్నారు. మీ అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐసిసి,ఓబిసి సెల్ నాయకులు కత్తి వెంకటస్వామి, ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్, ఆర్టీసీ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మరియు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



## బాలరాజు వైఖరి నచ్చకే కాంగ్రెస్‌లో
# కలవడం జరిగింది

- అమ్రాబాద్‌లో కాంగ్రెస్ తరుపున జెడ్పీటీసీ అనురాధ విస్తృత ప్రచారం
- పదహెను మంది కాంగ్రెస్‌లో చేరిక

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, నవంబర్ 18:** బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు వైఖరి నచ్చకనే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసి అనురాధ విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ యాదవ సంఘం మహిళలు ఒకేసారి 15 మంది అనురాధ సమక్షంలో కలవడం జరిగింది. స్థానిక నాయకుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో అభివృద్ధి సాధ్యం అవుతుందని, ఈ రానున్న ఎన్నికల్లో వలసవాది అయిన గువ్వల బాలరాజు ను మా ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరుతామన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈనెల 30వ తేదీన మీ యొక్క ఓటు ద్వారా బీఆర్ఎస్ పార్టీ బుద్ధి చెప్పి తీరాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పాల్గొనడం జరిగింది.



